# మయ్యెర

**-అర్చన రాంపల్లి**



అడల్ట్స్ ఓన్లీ!

''ఈ చైత్రమాస శుక్ల చతుర్దశినాడు వసంతోద్యాన మునందు మన్మథోత్సవము జరుప నిశ్చయించి నాము కావున రాజపుత్రిక కుమారి శ్రవిష్ఠాదేవి తన అనుంగు చెలికత్తెలతో వసంతోత్సవమునకు అరు దెంచి ఆనందించవలసినది!''

హంసతూలికా తల్పంపైన వయ్యారంగా వాలి, ప్రియ నెచ్చెలి వసంత తిలక చదువుతోన్న లేఖని శ్రద్ధగా ఆలకిస్తున్న శ్రవిష్ఠ, శలాకలవంటి కనుబొమ్మలను పైకెత్తి విస్మయంగా అడిగింది.

''ప్రతి సంవత్సరమూ ఆచారముగా ఆచరించే ఉత్సవానికి ఎన్నడూలేని ప్రాధాన్యతలేల? ఈ ప్రత్యేక వలపులెందుకు?''

''.....''

''కారణం నీవెరుగవా తిలకా?''

''వసంతోత్సవమునకు శరావతి యువరాజు ప్రత్యేక అతిథిగా ఆహ్వానించబడెనని అలకానంద రహస్య సమాచారం!''

''శరావతీ యువరాజా?! ఆశ్చర్యమూ, ఆందోళనా ధ్వనించాయి శ్రవిష్ఠ స్వరంలో, ''ఎందుకని?''

''ఎందుకా?'' ఫక్కున నవ్వింది వసంత తిలక. ''ఈ విరిబోణిని విరిచూపుల తూపులతో వశపరుచుకుందుకు! మధుపములా ఈ మధువని అధరామృతము గ్రోలి, మధుజిత్తన్న నామధేయాన్ని సార్థకం చేసుకునేందుకు!''...క్షణం ఆగి, కొంటెగా నవ్వి పూర్తి చేసింది.

''వసంతోత్సవము వివాహ మహోత్సవానికి తొలుత వాకిలి, పిదప వేదిక..''

''వసంత తిలకా!'' శ్రవిష్ఠ తీవ్రస్వరం ప్రతిధ్వనించింది!

గజగజలాడింది వసంత తిలక!

''మధిర పానాసక్తుడు, మానినీ పయోధర తాడనానురక్తుడు మధుజిత్తుతోనా నా వివాహం?!''

''మన్నించు రాకుమారీ! ఉద్యానవన ఏర్పాటుల వెనుక ఉద్దేశం తెలియజేయుటమే నా అభిమతం!''

శ్రవిష్ఠ శాంతించింది. క్షణమాగి, ''మధుజిత్తును గూర్చి మనకు తెలిసిన వివరాలు మహారాణికి విశదీకరిస్తే..?'' ప్రశ్నార్థకంగా చూస్తూ అడిగింది.

ఆ ప్రయత్నమూ అయిందన్నట్లు తలవూచింది తిలక!

''మధుజిత్తు..రూపులో రాచిల్కాదొర, విజ్ఞతలో విన్నాణి, వీరములో విరాట్టు అని మహారాణిగారు ప్రశంసలు కురిపించారు!''

శ్రవిష్ఠ కలవరపడ్డది!

ఏదో ఉపద్రవాన్ని ఎదుర్కోబోతున్న సూచికగా ఆమె మదిలో అలజడి, అలలజడిగా రేగింది!

క్షణాలలో సంబాళించుకుని, రాజాసనంపై కూర్చుని, సాలోచనగా ప్రశ్నించింది ''మార్గాంతరం?'' తిలక మౌనం దాల్చింది!

రెండు గడియలు భారంగా గడిచేయి!

తుదకు ఆలోచన తెగినట్లుగా నిశ్వసించి, లేచి నిలబడింది. ''విపత్తుకు వెన్నివ్వడం మా వంశంలో లేని పని, రాచకన్యకు కాని పని!'' అన్నది నిశ్చలంగ!


★★★

శ్రవిష్ఠ

రాజకుమారుల హృదయతంత్రి! రూపలావణ్యములనందు అభివర్ణించలేని తావికల తన్వి!

చతుషష్ఠి కళలయందు చాతురి! లాస్యబంధుల లాహిరి! మన్మథుడి ఆయుధాలను అంగాంగాల్లోనూ అమర్చుకొన్న ఆహిరి!

అతడి శలాకలను మించిన వాడికల కోలములు ఆమె కను




బొమలు! కనుబొమలెత్తినపుడు, ఆశ రాలను సూటిగా తమమీదకే ఎక్కుపెట్టి నంత కలవరపడతారు రాజకుమారులు!

శ్రవిష్ఠ కనుదోయి తేట తటాకములను తలపింపచేస్తే, ఆమె వీక్షణలు చంచల మీనాలను మరిపింపజేస్తాయి! సన్నజాజి మొగ్గకు అతిశయాన్ని అద్ది, మేలిమి వజ్రాన్ని పొదిగి నిలబెడితే-

ఆమె నాసిక!

పూలవింటిదేవుడు, పువ్వులని తన అమ్ములుగా అమర్చి వాటి మకరందాన్ని మాత్రం ఈ పడతి పెదవుల్లో పొదిగి వుంటాడనిపించే తేనెలూరు అధరాలు! ఆ మాధుర్యాన్ని గ్రోలేందుకు గమిన తుమ్మెదల రెక్కలు కాబోలని భ్రమింపచేసే వేణీబంధము!




**యువతీ యువకుల జయజయ ధ్వానాలమధ్య, రతీమన్మథుల విగ్రహాల కప్పిన తెర తొలగించి, కానుకగా తెచ్చిన ముత్యాల పేరులనూ, మరకత ముల హారములను అర్పించి, కర్పూర, లవంగ, తక్కొలములూ, పోక, జాజి సుగంధాలతో అర్చించి, మల్లిక, కలువ, తామర, చూతములతో అలంకరించి ఉత్సవమును ఆరంభించాడు మధుజిత్తు!**

సొగసు, సోయగాల స్థాపితము- ఆమె స్తనద్వయము, జగసదనము ఆమె జఘనము! ఆమె వెన్ను- వన్నియల వయ్యాళి, యువకుల వలపువిరాళి!

ఆ మనోహరి జీవన సహచరుడుగా మహారాజ దంపతులచే నిర్ణయింపబడినవాడు మధుజిత్తు! వారిరువురి నడుమ సఖ్యత నెరపే యత్నమే ఈ వైభవోపేత వసంతోత్సవము! అంతఃపుర ఉద్యానవనంలో ఇష్టసఖియలతో జరుగు సామాన్య వేడుకకూ- ఈ సంవత్సరపు ప్రత్యేక ఏర్పాట్లకుగల అంతరం శ్రవిష్ఠ ఆంతర్యం గుర్తెరిగింది! అది గ్రహించిన ఆమె చెలి అలకానంద ఆరా సారాంశమే, వసంత తిలక అందించిన వర్తమానం!

శృంగికీవల వున్న శ్రవిష్ఠ, హిమవంతమునకావల వున్న మధుజిత్తు ఒకరినొకరు ఇంతవరకూ వీక్షించుకొనేలేదు! చెలిమి కత్తెల ద్వారా, సామంతరాజుల కుమార్తెల ద్వారా ఆలకించిన వివరాలే ఆమెకు అధరాలు!

ఇతర రాజ్యాల రాకుమారుల ప్రశంసలు, సోదరి శమనస్వస అందించు సమాచారము, శ్రవిష్ఠ తల్లిదండ్రుల లేఖా సంగ్రహములే మధుజిత్తుకు ఆధారములు!

విఫాహ బంధమునకు ఇరువురూ అంగీకరిస్తే, సుముహూర్తం వరకూ- శ్రవిష్ఠ పయ్యెదచాటు పరువాల పరిమళాలను మోసుకెళ్ళే పయ్యెరలే రాయబారములు!

ఈ మన్మథోత్సవము దక్షిణపుగాలికా అదృష్టాన్ని అంటగడుతుందా అన్నది శ్రవిష్ఠ అనుంగు చెలికత్తెల అనుమానం!

★★★

ప్రాణం మీదకి రావడమంటే ఎవిటో తెలుస్తోంది వసంత తిలకకు! మధనోత్సవం నాడు రాజకుమార్తె భూమికను తాను ధరించాలని, అంతరంగిక అరిగాపు పాత్రను శ్రవిష్ఠ పోషిస్తుందని- రాకుమారి నిర్ణయం చేసినప్పుడు ఆరంభమైన దడ ఇప్పటికీ సద్దుకోలేదు! శ్రవిష్ట రచించిన నాటకాన్ని గుట్టుగా నటించాలా? మహారాణి వద్ద బట్టబయలుచేసి, బతికి బట్టకట్టాలా?

శ్రవిష్ఠ నెయ్యపు సాన్నిధ్యం ప్రోత్సాహాన్ని, అంతఃపుర విధి నియమాలు నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయి!

వసంత తిలక ఈ ఆందోళనను అధిగమించే ప్రయత్నములో పరిభ్రమిస్తూండగానే అంతఃపురము యావత్తు ఎదురుచూస్తోన్నరోజు రానే వచ్చింది!

★★★

చైత్ర, వైశాఖ మాసాలు కలిగిన వసంత ఋతువుకు కోలాహల ఆహ్వానం 'మన్మథోత్సవం'!

యువతీ, యువకుల హృదిలో హిందోళాలు రవళించి, వారి చిత్తాలతో చిత్రాలు చేసి, సరసాల సరిగమలు పలికించి, ఉద్వేగోల్లాసాలను ఉవ్వెత్తున ఉరికించే సంబరం, సంరంభం మధనోత్సవం! 'సున్నిత శృంగారాన్ని సమృద్ధిగా పెంచిపోషించే రసోత్సవం!'

పంచరంగుల పుష్పాలతో, పంచసుగంధాలతో, పన్నీటి జల్లులతో పంచబాణ దంపతుల విగ్రహాలను అర్చించటం, సుమశర సహచరుడైన వసంతుడి ఆగమనాన్ని అభిలషిస్తూ వసంతాలతో ఆహ్వానం పలకడం, కేళీ వినోదాలు, వినోద క్రీడలు, సొగసుకత్తెల సొంపైన అల్లరుల వల్లరులకు రాజకుమారుల ఇంపైన జవాబులు- అదొక 'ఆనంద హేలనము!'

ఆ ఆహ్వానానికి మురిసిన విరులు తరుల సిరులుగా విరుస్తాయి! వికసిస్తాయి!

అవివాహితులకు మాత్రమే ఇందు పాల్గొనేందుకు అర్హత!

ఉత్సవంలో కొన్ని పరిచయాలు పరిణయానికి పయనిస్తే, మరికొన్ని సమాగమాలతో ముగుస్తాయి, మరికొన్ని మైత్రిగా ముడిపడతాయి!

ఈ వర్షపు ఉత్సవం మాత్రం వైరాన్ని రాజేస్తుందన్నది శ్రవిష్ఠ నమ్మిక!

★★★

శ్రవిష్ఠ ఆదేశానుసారం వసంత తిలకకు అలంకారాలు చేసి, అత్తరులు పూసి, అద్దం ముందు వదిలివెళ్ళారు పరిచారికలు!

వసంత తిలక కళ్ళు విప్పారేయి! కొద్దిక్షణాల్లో తేరుకుని, తనను నిశితంగా పరిశీలిస్తూన్న శ్రవిష్ఠ అరచేతి నందుకుని అల్లరిగా అన్నది. "ఇక నీవంతు శ్రవిష్ఠా!

## A జోక్స్

### రాత్రులు కూడా...

నెల రోజులు పుట్టింట్లో వుండి వచ్చిన భార్య వచ్చీరాగానే "మన పనిమనిషి ఒక్క రోజు కూడా నాగా పెట్టకుండా పనిలోకి వస్తోందా?" అడిగింది భర్తను.

"వస్తోంది, పాపం రాత్రులు కూడా ఓటీ చేస్తూ ఇక్కడే వుంటోంది నాతో పాటు" అనేసి చటుక్కున నాలిక కరుచుకున్నాడు భర్త.

**-తమ్మిశెట్టి భుజంగరావు**(వీరవాసరం)

### జాగ్రత్త

"ఏమండీ! నాకిప్పుడు మూడోనెల" అంది భార్య.

"అదేంటి పిల్లలు పుట్టకుండా నేను ఆపరేషన్ చేయించుకున్నాగా" అన్నాడు భర్త.

"మరా సంగతి నాకు ముందే చెప్పినట్టయితే నా జాగ్రత్తలో నేనుండేదాన్నిగా" విచారంగా అందా భార్య.

### సంగతి

"ఒరేయ్ చింటూ! ఈ పదిరూపాయలు తీసుకుని నన్నూ, ఈ ఆంటీని ఇక్కడ చూసిన సంగతి మర్చిపో, నాన్నేడని అమ్మడిగితే గోపీ అంకుల్ ఇంటికెళ్లారని చెప్పు" అన్నాడు శేఖర్ కొడుకుతో.


"ఎలా చెప్పను డాడీ! నువ్విటు రాగానే మమ్మీ గోపీ అంకుల్‌తో ఎటో వెళ్లిందిగా" ఠక్కున చెప్పాడు చింటూ.

**-పి.వి.సుజాతా రాయుడు**(జె.జె.నగర్)

ఈ అన్నులమిన్న మేను అంగరక్షకుని రూపంలోనికి ఒదుగుట ఒక సొగసైన దృశ్యం!'' పెదవిపైన చిరునవ్వుని, కంటిచివర చిరుకోపాన్ని అదిమిపెట్టి, అలంకరణకు పూనుకుంది!

దర్పణంలో తనని తాను దర్శించుకుని దిగ్భ్రమ చెందింది శ్రవిష్ఠ!

''నవయవ్వనంతో తేజరిల్లే ఈ యువకుడు తానేనా? రత్న ఖచిత శిరోభూషణము స్థానే తలపాగా, తావళముల స్థానే తమ్మంట్లు, జిలుగుపైట స్థానే అంగరకా, మోవికి అద్దబడ్డ మీసము'-




''ఈ మీసములే మధుజిత్తును చేసెను మోసము!'' శ్రవిష్ఠ అద్దుకొన్న మయ్యెర్పై సుతారంగా చుంబించి నవ్వింది వసంత తిలక!

మధుజిత్తు వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని అవలోకించేందుకు అనువైన అంకం ఆరంభమైంది-

★★★

కవ్వింతలతోనూ, కేరింతలతోనూ రాజోద్యానము వెల్లివిరుస్తోంది!

''అనన్య సదృశుడు, అనఘ పరాక్రముడు, షట్దుర్గాధిరాజు, శరావతి యువరాజు...''

మధుజిత్తు ప్రవేశాన్ని తెలియజేస్తూ వేత్రి అవధానము వినిపించగానే, శ్రవిష్ఠ హృదయం వడివడిగా స్పందించింది!

తను విన్న వృత్తాంతము వల్లిలో, కల్లలో వెల్లడవుతుంది! వల్లడికాడో, వల్లభుడో విశదమవుతుంది!

ఆందోళనను అదిమిపెట్టి ఇంచుక కళ్ళెత్తి చూసింది!

కన్నులముందు మెరుపు మెరిసినట్లయింది!

'యోద్ధవలె నున్న ఇతడా మధుజిత్తు!? కామినులను కాంక్షించే కన్నులతో, సురాపానముతో సొలేటి నడకతో, మధుపాత్రతో దర్శనమిస్తాడనుకొన్న మధుజిత్తు ఇతడేనా?'

చురుకైన కన్నులు- బలమైన బాహువులు, శౌర్యాన్ని నిలవేసినట్లున్న వక్షస్థలం, ధీర గంభీర గమనము- మరునిములుకులా మదిలోకి ప్రసరించే చూపులు, అభివందనమో, అభిశంసనమో తెలియని చిరునవ్వు...ఇతడేనా మధుజిత్తు?!'

అవ్యక్తమైన అనుభూతి ఏదో శ్రవిష్ఠ అణువణువునా అలముకొనసాగింది!

మనస్కారముగల మగువ కనుక తన ఆశ్చర్యాన్ని అదిమిపెట్టి సహజ ప్రవర్తనలోనికి ఒదిగి, మధుజిత్తును పరిశీలించసాగింది!

వసంత తిలకను తేరిపార గమనించాడు మధుజిత్తు!

''శ్రవిష్ఠ గూర్చి తను విన్న వివరాలను, కన్న రూపురేఖా విలాసాలతో అనుసంధానం చేయ ప్రయత్నించసాగాడు!

'తను విన్న శ్రవిష్ఠ అణువణువునా అభిజాత్యముకల రాచకన్య! విరిసిన వయ్యారాల విలాసిని!

స్త్రీ సహజ సమ్మోహనమునకు సుదూరంగా పదిలపరుచుకున్న తన హృదయాన్ని కనుమరుగున నుండే కడురమ్యంగా మీటిన మిటారి!

## ఉగాది కోయిల

## కాలం-మోసం



కొత్త
సంవత్సరం
గ్రీష్మంలో వసంతం
వచ్చినట్టే వుంటుంది
మండుటెండల్లో
వెన్నెల హాయిని
నింపినట్టే వుంటుంది
కలల పల్లకీని ముంగిట
నిలిపినట్టే వుంటుంది
కానీ-
లక్ష్యం ఒయాసిస్సులా
అడుగుదూరంలో
ఊరిస్తూనే
వుంటుంది
చేదు అనుభవాల
పుటలు
గడుస్తూనే వుంటాయి
భవిష్యత్తుపై ఆశతో
వర్తమానాన్ని భరి
స్తూనే వుంటాం
మళ్ళీ కొత్త సంవత్సరం
రూపెత్తి
కాలం మనల్నెప్పుడూ
మోసం చేస్తూనే వుంటుంది

-కె. జయశ్రీ
టీచర్, ఎం.యు.పి.స్కూలు
మక్తల్-509 208
మహబూబ్‌నగర్ జిల్లా

''లేదే! ఏ స్పందనము, ఏ సంచలనము కానరాదే!''

మధుజిత్తునందు ఈ ఆలోచనలను గమించలేనంత అమాయకురాలు కాదు వసంత తిలక!

''నిండా మునిగాక చలేమున్నది? ముందుకు దూసుకుపోవడమే మిగిలింది! తనకు నిర్దేశించబడినది నటించి ఒప్పించడమే తన విధి! యువరాణి చెలికత్తెగా కాదు! శ్రవిష్ఠ చెలిమికత్తెగ!''

''స్వహస్తాలమీదుగా వేడుకను ప్రారంభించ వలసినదిగా మధుజిత్తుల వారికి మనవి!'' మాటలయందు లయలు, శరీరమునందు హొయలు చిలికిస్తూ చిరునవ్వుతో ఆహ్వానించింది వసంత తిలక!

యువతీ యువకుల జయజయ ధ్వానాలమధ్య, రతీమన్మథుల విగ్రహాల కప్పిన తెర తొలగించి, కానుకగా తెచ్చిన ముత్యాల పేరులనూ, మరకతముల హారములను అర్పించి, కర్పూర, లవంగ, తక్కోలములూ, పోక, జాజి సుగంధాలతో అర్చించి, మల్లిక, కలువ, తామర, చూతములతో అలంకరించి ఉత్సవమును ఆరంభించాడు మధుజిత్తు!

యువతీ యువకుల హర్షధ్వానాలతో రాజోద్యానములోని ప్రతిమొగ్గ పులకరించి పూచింది! ప్రతి లత పరవశించి తూగింది!

ఆనంద తరంగాలు ఉవ్వెత్తున విరజిమ్మాయి. ప్రథమ అంశం ప్రారంభమైనది.

యువకుల వాయిద్యధార కనుగుణంగా యువతుల నర్తన! యువతుల అభినయములో పోటీకాని, వాయిద్యకారులలో ధాటికానీలేని ప్రదర్శన!

వలపు వీచికలు రేకెత్తించే వేడుక కదా! నవ్వుకొన్నాడు మధుజిత్తు!

అరగడియ అనంతరం వసంత తిలకతో కూడి వనవాటిక అంతర్భాగమునకు దారి తీసాడు!

తీగమాలలే తోరణాలు కట్టిన నవమల్లికల పందిరి వద్ద నిలిపింది తిలక! పందిరి కింద చిగురాలకు శయ్యలు, సుకుమార కుసుమాలంకృత ఆసనములు, కాచపళ్ళెరముల యందు మధుర పదార్థాల శాకపాకాలు- కర్పూర తాంబూలాలు! ముడివడిన భృకుటితో పరిసరాలను పరికిస్తున్న మధుజిత్తు అరచేయనందుకుని కొంటెగా నవ్వింది తిలక, గడగడలాడే మనసును అదుపు చేసుకుంటూ!

ఆమె నీలికన్నులలోకి సూటిగా చూసాడు మధుజిత్తు!

''ఈ నాటకము నుండి మీ శ్రవిష్ఠాదేవి ఆశించినదేమో చెప్పగలనా సుకుమారీ?'' నివ్వెరపోయింది వసంత తిలక!


''అతిధియందు మౌనము అనుచితము, అయోగ్యము, ఎరుగుదువా?'' వసంత తిలక పెదవులు కదిలాయి!


★★★

''శ్రవిష్ఠా! సరస్వంతునికి నీతోడి సరసాల సరికలు నవరసాత్మ మాలికలు!

ప్రాభాతమునకు పూర్వమే నీ పాణిని పరిగ్రహము కావిస్తాను! పూలవింటి దేవుడిపై ఆన! నీ మధుజిత్తు!''

నఖలేఖ నందుకొన్న శ్రవిష్ఠ హృదిలో హర్షాతిరేకము రేకలు తొడిగింది! మోవి




మీది ధరహాస చంద్రికలు శరశ్చంద్రికను మించిన కాంతిని విరజల్లేయి! మనసు మెత్తగా మోహనరాగాన్ని ఆలపించింది!

★★★

అర్ధమరేయి!

వసంతోత్సవ వేళ!

ఆటపాటలతో అలసట చెందినవారికి సాంత్వము కలిగించు సాంప్రదాయిక రాస లీల!

వెల్లుల వెల్లుగా ప్రకాశించే వెన్నెలలో విలసిల్లే వసంతాల హేల! వనానికొక నూత్న శోభ!

యువతీ యువకుల అల్లరిని తారాస్థాయికెత్తే వినోద క్రీడ!

''ప్రాభాతమునకు ఒక్కజాము గడువున్నది! గడువులోపు గెలుపు దక్కేనా? జవరాలి జాడ చిక్కేనా?'' అస్థిమితంగా ప్రశ్నించుకున్నాడు మధుజిత్తు!

'వనసీమ, విహారసీమ, పొదరిళ్ళు, ప్రాసాదములు, నికుంజములు, డోలాయం త్రికక్ష్యలు, ధారగృహము, మన్మథాలయమందలి మటపల్లి, రత్నశిలాత్రి... శ్రవిష్ఠ ఎక్కడా కానరాదే! దయిత దాగుండు ప్రదేశమేదైవుండు... దాగుండునా?..''

అతడి మనసులో మెరుపులా స్ఫురించిందొక ఆలోచన! అదే తడవుగా వసంతోద్యమునకు దారితీసాడు!

కనువిందు చేసే కోలాహల దృశ్యం!

వసంతాల జల్లులతో యువతుల శరీరాలు వెల్లువెత్తుతున్నాయి! వెన్నెల వెలుగులో ఆ వెల్లువలు హరివిల్లులై విరుస్తున్నాయి! పయ్యెద మాటు పరువాలు పరవళ్ళు తొక్కుతూ యువకుల మదిలో పులకరింతలు రేకెత్తిస్తున్నాయి!

పారిజాత వృక్షము పక్కనుండి ఆ వసంతహేలను పరిశీలిస్తున్న అతడి దృష్టిపథం ఆ దృశ్యాన్ని దాటి పరుచుకుని వుంది!

ఈ కోలాహల క్రీడకు క్రోసుదూరంలో వున్న అరిగాపు పైకి ప్రసరించింది మధుజిత్తు చూపు!

చంపకముల తీగకానుకొని, రాచవిలాసములతో ప్రదర్శనను తిలకిస్తున్నాడా అంతః పుర రక్షకుడు!

వసంతాల ధారకు మేను అప్పగించి, మోమును తప్పించి దాగుడుమూత లాడుతున్నాడు. ముద్దులొలుకు తన మోవినున్న ముచ్చటైన మీసమును మరింతగా మరుగు పరచుకుంటున్నాడు.

మధుజిత్తు కళ్ళు మెరిసాయి!

వడివడిగా అతడి వెనుకకు చేరాడు!

ఆ అలికిడికి వెనుతిరిగింది అరిగాపు వేషంలోవున్న శ్రవిష్ఠ!

మధుజిత్తు వంగి తటాలున శ్రవిష్ఠను పైకెత్తుకున్నాడు! ఆమె భుజాలకింద ఒక చేయి, ఊరువుల కింద మరొక చేయి!

శ్రవిష్ఠ బిత్తరపోయింది! క్షణంలో తేరుకుని, ''రాజకుమారా నిలు! ఏవిటీ సాహసం?'' శాసించింది, కలుగుతున్న సంచలనాన్ని సద్దుకుంటూ!

మధుజిత్తు లెక్కచేయలేదు! తన పట్టుని మరింత బిగించాడు! అతడి పెదవుల చివరన చిరునవ్వు చిత్రంగా చిందులేస్తోంది!

శ్రవిష్ఠ విడిపించుకునే ప్రయత్నంలో ఆమె కుచయుగ్మం, అతడి వక్షస్థలాన్ని మెత్తగా హత్తుకుంది! మధుజిత్తు మేను జలదరించింది!

అసాధారణ మేధావి, అకుంఠిత దీక్షాపరుడు, అసమాన పరాక్రముడు-సుమశరుని అస్త్రాల తాకిడికి నిలువెల్లా అల్లాడిపోయాడు!

ఆ సంచలనాన్ని పెదవి బిగించి అదిమిపట్టి, కొలనువద్దకి చనుదెంచాడు.

యువరాణి ప్రతిఘటనను లెక్కచేయక, ఒక్కసారిగా అంతెత్తునుండి ఆమెను విసిరేసాడు!

తటాకములోని జలము ఉవ్వెత్తున ఎగసి, అతడిని తడిపేసేయి!

మధుజిత్తు చలించక శ్రవిష్ఠ వంక తదేకంగా దృష్టిని సారించాడు.

వానజల్లులో వసంతాలు కరిగినట్లు తటాకపు నీటిలో అద్దుకున్న రంగులు కరిగిపోయి, దిద్దుకున్న హంగులు చెదరిపోయి, సద్దుకున్న పొంగులు ఎగసిపోయి...

మధుజిత్తు కన్ను చెదిరిపోయింది!

శ్రవిష్ఠ రూపు శీతల సలిలంలా గిలిగింతలు పెట్టింది! పూలజల్లులా పులకింపజేసింది!

ఆమె వళ్ళు-అంగజారీలా బయళ్ళు, కళ్ళు-కలువకాంతుల ఇళ్ళు, చెక్కిళ్ళు-లేలేత మీగళ్ళు, దండలు-విరిచెండులు, 'తళుకు బంగరు గిండ్లు-పాలిండ్లు' కరకు వెన్నెలను కనకమును కూర్చిన హంగు మేని రంగు...

మధుజిత్తు నిలులేకపోయాడు!

వంగి దక్షిణ హస్తాన్నందించాడు! శ్రవిష్ఠ కనులు సిగ్గుతో వాలిపోతున్నాయి.

పట్టుబడినందుకు సిగ్గు! బట్టబయలయినందుకు సిగ్గు! తన మనసును గ్రహించినందుకు సిగ్గు!

తటపటాయిస్తూనే చేయందుకుంది శ్రవిష్ఠ!

ఆమె నడుమును చుట్టి వద్దకు లాక్కుంటూ, ''ఇది పాణిగ్రహణమే కదా!'' అన్నాడు మధురంగా.

శ్రవిష్ఠ నవ్వింది! ప్రల్లదుడనుకొన్నవాడు ప్రాణవల్లభుడైన ఈ క్షణము ప్రకృతిలో పరిక్షిప్తమయింది!

''ఈ సంబరమందు సరిజోడును కూర్చిన సంకల్పజుని సంకీర్తించే స్తవమే స్ఫురించుట లేదు! సరసాత్మజా! ఈ ముగ్ధ అల్లరి మనోహరమూ, రమణీయము! ఆకతాయితనము-అనుశృంగము, అనుశృతము!''

''శ్రవిష్ఠా! కలికితనం, కమ్మతనం మూర్తీభవించిన మనస్విని నీవు! ఈ అద్దుకున్న మయ్యెర దిగువన దోబూచులాడే మందహాసం మీసాలున్న మగవాడిని సవాలు చేస్తోంది! సత్తా చూపమంటోంది!''

తొలగిన వల్లెవాటు వెనుక, ధవళ కాంతితో భాసిస్తున్న ఆమె వక్షోరుహాంపై మధుజిత్తు మీసకట్టు...

★